AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.10/2023/SP/TS** **Date: 21-02-2023**

# రాష్ట్ర సమావేశంలో prof. E.ముకుందన్ గారి ప్రసంగం

**(29 జనవరి 2023, శ్రీ సత్యసాయి విద్యా విహార్, హైదరాబాద్)**

ఓం శ్రీ సాయిరాం!

శివం పవిత్ర ప్రాంగణంలో చక్కటి దివ్య అనుగ్రహ ఆశీస్సులు పొందిన తర్వాత శ్రీ సత్యసాయి విద్యావిహార్ లో సమావేశం ప్రారంభం కావడం ఆనందంగా ఉన్నది.

శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణలో ఉన్న సంస్థ ప్రధాన బాధ్యులందరూ ఇక్కడ ఉన్నారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో బాధ్యత అనునది శ్రీవారు ప్రసాదించిన సువర్ణ అవకాశం మాత్రమే కాక, ఒక గురుతర బాధ్యత.

ప్రొఫెసర్ కామరాజు అనిల్ కుమార్ గారికి రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించిన తర్వాత స్వామివారు దర్శనంలో మాట్లాడినపుడు తనను వరల్డ్ కౌన్సిల్ చైర్మన్ రాష్ట్ర బాధ్యునిగా నియమించారని అన్నారు. అపుడు స్వామివారు శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో బాధ్యతలన్నీ కేవలం స్వామివారు మాత్రమే ప్రసాదిస్తాడని అన్నారు. అనగా మనం స్వామివారి అనుమతితో, అనుగ్రహముతో మాత్రమే సంస్థలో బాధ్యులుగా ఉన్నామని సదా గుర్తుంచుకోవాలి.

## స్వామివారి సేవ ఎందుకు చేయాలి ?

సూర్య కిరణములు అందరికీ సమానంగా అందుబాటులో ఉన్నట్టు, భగవంతుని ఆశీర్వాదములు (blessings) అందరిపై, ఎల్లవేళలా సమానంగా అనంతంగా ఉంటాయి. ఎవరైతే ఆశీర్వాదాలు ఉపయోగించుకుంటారో, వారు భగవంతుని దయకు, కృపకు, అనుగ్రహానికి (grace) పాత్రులు అవుతారు.

ఒకసారి సాయికుల్వంత్ హాలులో విద్యార్థులను ప్రసాదం పంచమని, ఈ అవకాశం ఎందుకు ప్రసాదించినానో తెలుసా అని స్వామివారు అడిగి, జీవితంలో అనేక ఒడిదొడుకులు ఉంటాయి. నా అనుగ్రహం మీ పై ప్రసరించి, జీవనం సజావుగా సాగాలంటే సేవలు చేసి ఉండాలి. సేవ అనునది స్వీయ ఉద్ధరణ కోసమే.

**ఆధ్యాత్మిక పురోగతికి స్వీయపరిశీలన (self audit) చక్కగా దోహద పడుతుంది.**

వ్యక్తిగతంగా 2021 లో ఎలా ఉన్నాను, 2022 లో ఎలా ఉన్నాను, ఇప్పుడు ఏమైనా మంచివైపు మార్పు వచ్చిందా అని పరిశీలించుకొని, మంచివైపు మారే సాధన చేపట్టాలి. అదే విధంగా సంస్థాగతంగా ఒక జిల్లా అధ్యక్షులుగా లేక రాష్ట్ర సమన్వయకర్తగా నాకు స్వామివారు ఇచ్చిన బాధ్యత ఎలా నిర్వహిస్తున్నాను, నా విభాగం క్రితం సంవత్సరానికి ఇప్పటికీ ఏమైనా పురోగతిలో ఉన్నదో, లేదో పరిశీలించుకోవాలి.

Interest ఆసక్తి ఉంటే చాలదు, commitment ఉండాలి. కేవలం ఆసక్తి ఉన్నవారు కార్యక్రమం ఈ రోజు చేయవచ్చు, లేదా రేపటికి వాయిదా వేయవచ్చు, కానీ కమిట్మెంట్ ఉన్నవారు ఈ రోజే, ఇప్పుడే స్వామివారి కార్యక్రమాన్ని తప్పక చేసి తీరుతారు.

- సరియైన సమయంలో, సరియైన పద్ధతిలో సేవలు నిర్వహించాలి.
- ఈ సాధన ఇంతమాత్రం చాలు అన్నదే ఆధ్యాత్మిక సాధనలో పెద్ద అవరోధం.
- ఉదయం నగరసంకీర్తనకు వెళ్లాను, కాబట్టి సాయంకాలం భజనకు ఏం వెళతాంలే అనుకోవడం పెద్ద అవరోధం.
- సాయంకాలం తప్పకుండా భజనకు వెళ్దామని అనుకుంటున్నాను, కాబట్టి ఈరోజు నగరసంకీర్తన మానేసినా పరవాలేదు అన్న ఆలోచనలు ఆధ్యాత్మిక సాధనలో అవరోధాలు కనుక అట్టి ఆలోచనలు మానాలి.
- కార్యక్రమాలు తానే నిర్వహిస్తున్నానని అనుకుంటే, ప్రతి కార్యక్రమం భారంగా ఉంటుంది.
- భగవంతుడు నడిపిస్తున్నాడని పూర్తి విశ్వాసంతో నిర్వహిస్తే సుళువుగా ఆనందంగా ఉంటుంది.
- స్వామివారే కర్త-కర్మ-క్రియ సర్వస్వం అనుకోవాలి.
- రైలులో కూర్చుని లగేజీ నెత్తిమీద పెట్టుకున్నట్టు, స్వామివారు సర్వం అనుకున్న తర్వాత, వారి మీద భారం వేసి, నిశ్చింతగా భక్తితో కార్యక్రమాలు చేయాలి.
- స్వామీ! నీ పనికి నేను సిద్ధం అని ముందుకు వస్తే, స్వామివారు ముందుండి నడిపిస్తారు.
- ఒక సేవకు ప్రతిఫలం మరొక సేవను చేసుకొనే అవకాశం లభించడమే!
- If you are available, I will give you ability అని స్వామివారు చెప్పినట్టు, సంస్థకు, సేవలకు సమయం కేటాయించాలి.

13 జనవరి 1970 నాడు బృందావనంలో అప్పటి మైసూర్ రాష్ట్ర శ్రీ సత్యసాయి సేవా సంస్థల బాధ్యులతో స్వామివారు మాట్లాడుతూ...

మీరందరూ నా చేతిలో పనిముట్లు. ధర్మస్థాపనలో భాగంగా నాతో కలిసి పనిచేయుటకు సిద్ధమా అని ప్రశ్నించి, మీ చేతులు నా చేతిలో ఉన్నాయి. మిమ్మల్ని ఎప్పుడు ఎక్కడ ఎలా ఉపయోగించుకోవాలో ఈ దివ్య హస్తాలకు తెలుసు అన్నారు.

అయితే, మనల్ని మనం ప్రశ్నించుకోవాలి నేను (best) సరిగా చేస్తున్నానా లేదా అని.

ఎందుకంటే "Do your best, I will do the rest" అన్నారు స్వామివారు.

## నేను బెస్ట్ గా చేస్తున్నానా అని తెలుసుకోవడం ఎట్లు?

నేను ఎంత చేయగలను, ఎంత చేస్తున్నాను? అని పరిశీలించుకోవాలి. ఉదాహరణకు విద్యార్థిగా 75 శాతం మార్కులు వస్తే, 95 శాతం రావాలని ఆశిస్తూ, తప్పొప్పులు సరిదిద్దుకుని ఇంకా ఎక్కువగా ప్రయత్నిస్తాం కదా!

ఒక నగరసంకీర్తనకు, ఒక భజనకు, ఒక బాలవికాస్ తరగతికి, ఒక సేవకు హాజరు కాలేకపోతే, నేను ఈ నగరసంకీర్తనకు, ఈ భజనకు, ఈ బాలవికాస్ తరగతికి, ఈ సేవకు హాజరు కాలేక పోయానే అన్న బాధ నీలో కలిగితే, నీకు ఆసక్తి, ఉత్సాహం ఉన్నట్టు.

ఫలితం అనునది మన ప్రయత్నమును, సాధనను బట్టి ఉంటుంది (Result is proportional to effort) కనుక మన సాధనను, ప్రయత్నాన్ని (effort) మరింత తీవ్రతరం చేయాలి. ప్రయత్నం, సాధన తీవ్రతరం కావాలంటే ఉత్సాహం (enthusiasm) మరింత పెంచుకోవాలి. ఉత్సాహం అనునది దైవీ లక్షణమని గీతలో శ్రీకృష్ణ భగవానుడు ప్రబోధించడం మనకు తెలిసిందే. ఎంత ఉత్సాహంగా (enthusiasm) ఉంటే, అంత ప్రయత్నం (effort) పెంచుకుంటూ వెళతాం.

## ఉత్సాహం ఉన్నదా లేదా తెలుసుకొనుట ఎట్లు?

ఒక నగర సంకీర్తనకు, ఒక భజనకు, ఒక బాలవికాస్ తరగతికి, ఒక సేవకు హాజరు కాలేక (miss) పోతే, నేను ఈ నగరసంకీర్తనకు, ఈ భజనకు, ఈ బాలవికాస్ తరగతికి, ఈ సేవకు హాజరు కాలేక పోయానే అన్న బాధ నీలో కలిగితే, నీకు ఆసక్తి, ఉత్సాహం ఉన్నట్టు.

కానీ దురదృష్టవశాత్తూ that feeling of missing is missing (నేను హాజరు కాలేక పోయానని బాధ ఏమాత్రం లేకుండా పోయింది).

ఇరువురు సీనియర్ సేవాదళ్ సభ్యులు తమ రాష్ట్రంలోని వివిధ సమితిల పనితీరును అధ్యయనం చేసి, ఒక రిపోర్ట్ తయారు చేసి, అవకాశం వచ్చినప్పుడు స్వామి వారికి సమర్పించారు. స్వామివారు ప్రతి పేజీని నిశితంగా పరిశీలించి, ఒక పేజీదగ్గర చాలాసేపు ఆగి ''ఈ సమితి కన్వీనర్ కూడా సరిగా పని చేయడం లేదా. ఇతని కొడుకు మరణానికి దగ్గరలో ఉంటే, నేను రక్షించానే, ఇతను కూడా సరిగా పని చేయడం లేదా'' అని అన్నారు.

ఈ సంఘటన విన్నప్పుడల్లా నాకు మన బాధ్యత ఎంత ఉన్నదో ఎల్లపుడూ గుర్తుంచుకొని తదనుగుణంగా వర్తించాలని అనిపిస్తుంది.

**సంస్థలో కన్వీనర్లు మరియు బాధ్యులు చేయవలసినవి :**

- సంస్థను బలోపేతం చేసే ప్రయత్నంలో భాగంగా ప్రతీ ఒక్క సభ్యుడు/సభ్యురాలు సేవలను వినియోగించుకొనుట.
- ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సేవలను కేటాయించి, వారి సేవలను గుర్తించినట్లుగా అభినందించి మరిన్ని సేవలలో పాల్గొనేలా ప్రోత్సహించుట.
- రాష్ట్ర, జిల్లా బాధ్యులు తమ సమితి కార్యక్రమాలలో పాల్గొని సమితిని బలోపేతం చేయుట.
- నిర్ణయము తీసుకోవలసిన, పరిష్కారము చేయవలసిన విషయములలో జాప్యము చేయకుండా అందరిని కలుపుకొని సరియైన నిర్ణయము తీసుకొని సంస్థను, సమితిని బలోపేతం చేయుట.
- సమయం కేటాయించే ప్రతి ఒక్కరిని కార్యక్రమాలలో భాగస్వాములను చేయుట.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు